క్లుప్తంగా

గ్రూప్‌- 1 మెయిన్స్‌కు అర్హత సాధించిన లెక్చరర్‌


కల్యాణపు నాగరాజు

మధిర: మధిర భరత్‌ విద్యాసంస్థలు, సుశీల జూనియర్‌ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పని చేస్తున్న కళ్యాణపు నాగరాజు గ్రూప్‌–1 మెయి న్స్‌కు అర్హత సాధించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ప్రిలిమ్స్‌ ఫలితాల్లో ఆయన మెయిన్స్‌కు అర్హత సాధించినట్లు వెల్లడి కాగా, భరత్‌ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత, వెంకటరెడ్డి, సుశీల విద్యాసంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు తదితరులు నాగరాజుని అభినందించారు.

యూటీఎఫ్‌ రాష్ట్రకమిటీ సభ్యుడిగా ‘వల్లంకొండ’

బోనకల్‌: టీఎస్‌ యూటీఎఫ్‌ సభ్యుడిగా గోవిందాపురం(ఎల్‌) గ్రామానికి చెందిన వల్లంకొండ రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 13,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభలో రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. గతంలో జిల్లా కోశాధికారిగా పనిచేశారు. రాంబాబు పెద్దబీరువల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఎన్నిక పట్ల ఆ సంఘం నాయకులు గుగులోత్‌ రామకృష్ణ, ప్రీతమ్‌, భూపతి, సదాబాబు హర్షం వ్యక్తం చేశారు.

అన్నదానం


శాంతినిలయంలో మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్న కోటయ్య

బోనకల్‌: మండల కేంద్రంలోని శాంతినిలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గోవిందాపురం(ఎల్‌) గ్రామానికి చెందిన పెంట్యాల కోటయ్య అనే రైతు 100 మంది పిల్లలకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పండుగ సందర్భంగా మన ఇళ్లలో ఎంతో సంతోషంగా ఉంటామో.. అలాగే పిల్లల మధ్యలో పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. 50 స్టీల్‌ గ్లాసులు, వంట పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పండగ పూట పూరిల్లు దగ్ధం

ఎర్రుపాలెం: మండలంలోని నారాయణపురంలో సోమవారం రాత్రి పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. గ్రామానికి చెందిన హనుమాయమ్మ సంక్రాంతి కావడంతో పిండి వంటలు చేశాక ఇంట్లోకి వెళ్లింది. ఇంతటిలోనే మంటలు ప్రక్కనే ఉన్న తడికలకు అంటుకుని, తాటాకులతో నిర్మించిన గుడిసె పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు ఆర్పేందుకు యత్నించినా ఫలితం లేకపోగా, ఇంట్లో వస్తువులు, దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్‌ బూసిపల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీ దోమందుల సామేలు కోరారు.

అగ్ని ప్రమాదంలో పత్తి దగ్ధం..

ముదిగొండ: మండలంలోని ముత్తారంలో ఆదివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరగగా పది క్వింటాళ్ల పత్తి, ఐదు బస్తాల వరిధాన్యంతో పాటు ఇంట్లోని సామాగ్రి దగ్ధమయ్యాయి. ముత్తారంలో తాళ్ల నారాయణ ఇంట్లో అద్దెకు ఉంటున్న కన్నెబోయిన సుగుణకు సంబంధించిన పత్తి, వరిధాన్యం, వస్తువులు కాలిపోగా, నేలకొండపల్లి నుంచి చేరుకున్న ఫైర్‌ సిబ్బంది మంటలు ఆర్పారు.

మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు మృతి

తల్లాడ: తల్లాడ పట్టణ మాలమహానాడు అధ్యక్షుడు కందాల ప్రసాద్‌(52) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య కుమారుడు ఉన్నారు. ప్రసాద్‌ తల్లాడలో ఆర్టిస్ట్‌గా పేరు పొందాడు. ప్రసాద్‌మృతదేహాన్ని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కాంతయ్య, జిల్లా అధ్యక్షుడు నరసింహారావు, బాలశౌరి, శిలువరాజు, కొండా జాన్‌ సందర్శించి నివాళులర్పించారు.

ఆర్థిక సాయం అందజేత..


ఆర్థిక సాయం చేస్తున్న యువకులు

తల్లాడ: మల్లవరం గ్రామానికి చెందిన దారావత్‌ సిరి గుండెకు రంధ్రం పడింది. వైద్యులు శస్త్ర చికిత్స చేయాలని ఇందుకోసం రూ.5.50లక్షలు ఖర్చువుతందని తెలిపారు. దీంతో యువత చలించి రూ.42,500 సేకరించి సిరి తల్లి త్రివేణికీ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, నరసింహారావు, అజయ్‌కుమార్‌, పుల్లారావు, హనుమంతురావు, శ్రీనువాసరావు, అప్పారావు, కృష్ణ, శ్రీను, విష్ణు, నాగేష్‌ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

తెలుగింటి పెద్ద పండుగైన సంక్రాంతి సంబురాలను ఆదివారం అన్ని మండలాల్లోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామున ఇళ్ల ముందు రంగు రంగులతో సంక్రాంతి ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టారు. అనంతరం తలస్నానం చేసి నూతన వస్త్రాలను ధరించి ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్‌


తల్లాడ: రామానుజవరంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం


ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో బహుమతులు అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్‌ వెంకటేశ్వరరెడ్డి


కారేపల్లి: బస్టాండ్‌ సెంటర్‌లో ముగ్గుల పోటీలు


బోనకల్‌లో..


సత్తుపల్లిటౌన్‌: పిండి వంటలు చేస్తున్న మహిళలు


సత్తుపల్లిరూరల్‌: గంగిరెద్దుతో నూతన దంపతుల సందడి


ముదిగొండలో..

క్రీడలతో నాయకత్వ లక్షణాలు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి: క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వంతోపాటు, నాయకత్వ లక్షణాలు అలవరుతాయని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. సంక్రాంతి పండుగను పురష్కరించుకోని మండలంలోని టేకులగూడెం, తొడితలగూడెం, రంగ్యాతండా గ్రామాలలో పీవైఎల్‌, పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ, అరుణోదయ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు, గ్రామీణ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యతో పాటు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు ల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌.ఆజాద్‌, పీవైఎల్‌ జిల్లా కార్యదర్శి ఎస్‌.వి.రాకేష్‌, నాయకులు గుమ్మడి సమ్మయ్య, పాపారావు, జోగా కవిత, చింతా కుమారి, సీపీఐ (ఎంఎల్‌) మండల కార్యదర్శి గుమ్మడి సందీప్‌, సర్పంచ్‌ అనసూయ, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు పృథ్వీ, పవిత్ర, లక్ష్మినర్సు, భాస్కర్‌, లక్ష్మీ నారాయణ, వీరన్న రామారావు పాల్గొన్నారు.

ఆటల పోటీలు..

ముదిగొండ: ముదిగొండలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉసికల శ్రీకర్‌ జ్ఞాపకార్థంగా సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు కబడ్డీ, వాల్‌బాల్‌, సెటిల్‌ ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముదిగొండకు చెందిన హైద్రాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న చర్లపల్లి జైలు సూపరింటెండెంట్‌ మందరపు సంపత్‌ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ లక్ష్మి, ఉపసర్పంచ్‌ శ్రీను, మందరపు నాగేశ్వరరావు, వైస్‌ ఎంపీపీ దామోదర్‌, మందరపు పద్మ, సొసైటీ ఉపాధ్యక్షుడు పురుషోత్తం, మాజీ సర్పంచ్‌ సుధారాణి, వెంకన్న, వెంకయ్య పాల్గొన్నారు.


ముదిగొండ: మాట్లాడుతున్న జైలు సూపరింటెండెంట్‌ సంపత్‌


వైరా: ఆలయంలో మకర జ్యోతి దర్శనం నిర్వహిస్తున్న దృశ్యం

అయ్యప్ప దేవాలయంలో.. మకరజ్యోతి దర్శనం

వైరా: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వైరా శ్రీ హరి హర సుత అయ్యప్ప స్వామి క్షేత్రంలో ఆదివారం రాత్రి మకర జ్యోతి దర్శనం చేయించారు. ఆలయ ప్రధాన పూజారి తీర్థం రామకృష్ణ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్‌ కొప్పురావూరి వెంకటకృష్ణ నేతృత్వంలో మకర జ్యోతి దర్శనం నిర్వహించారు. అనంతరం పడి పూజ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.


వైరా: అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ నిర్వహిస్తున్న పూజారులు

గోదాదేవి కల్యాణ వేడుకలు


గోదాదేవికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైరారూరల్‌: మండలంలోని గొల్లపూడి సమీపంలోని పులిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం వేదపండితులు గోదాదేవి, రంగనాథుల కల్యాణాన్ని వేదమంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ వేడుకకు సమీప ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు, అర్చకులు రవికుమారాచార్యులు, శేషభట్టార్‌ రఘునాథచార్యులు, భజన మండలి బాధ్యులు వీసం వెంకయ్య, జీవీ సూర్యప్రకాష్‌రావు, గుణసుందరి, మిట్టపల్లి స్వామి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, లక్ష్మీ పాల్గొన్నారు.

వ్యవసాయరంగాన్ని కాపాడుకోవాలి


రైతులను సత్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా: రైతు చేతిలో ఉన్న వ్యవసాయాన్ని కార్పొరేట్‌ సంస్థల చేతిలోకి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌ అన్నారు. సోమవారం వైరాలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదర్శ రైతుల అభినందన సభ నిర్వహించి సత్కరించారు. పండ్ల తోటల పెంపకంలో పాలడుగుకు చెందిన వనమా సత్యనారాయణ, వైరాకు చెందిన నరికొండ అమరేంద్ర, లాలాపురానికి చెందిన ఎస్‌డీ పాషాలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన శ్రీలంక, పాకిస్తాన్‌లో పరిస్థితులు మన దేశంలో రాకుండా ఉండాలంటే వ్యవసాయాన్ని తిరిగి గాడిలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు , నాయకులు చలపతిరావు, రామారావు, సమత, సుధాకర్‌, నాగేశ్వరావు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సందడిగా కోడి పందేలు..


సత్తుపల్లి: ఏలూరుజిల్లా కొండ్రాయిపాలెంలో కోడి పందేలు జరుగుతున్న దృశ్యం


సత్తుపల్లి: ఎన్టీఆర్‌ జిల్లా గోపాలపురంలో..

సత్తుపల్లి: దింపుడు పందెం.. ఎత్తుడు పందెం... నాది నాది అంటూ కోడి పందెం బిర్రులు హోరెత్తాయి. సత్తుపల్లి నియోజకవర్గం ఆంధ్రా సరిహద్దుల్లో ఉండటంతో పందేల సంస్కృతి ఆనవాయితీగా వస్తోంది. ఎన్టీఆర్‌ జిల్లా, ఏలూరుజిల్లా, ఉభయ గోదావరిజిల్లాలకు పందేలు కాసేందుకు.. వేసేందుకు మన వాళ్లు ఆంధ్రాకు క్యూకట్టారు. ఆంధ్రాలో కొన్నిచోట్ల మనవాళ్ల కోడిపందేల బిర్రులు ఉండటంతో అక్కడకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చారు. పందెం రాయుళ్ల సంకలో పుంజులు పెట్టుకొని హడావుడి.. పుంజులు పట్టుకొని ఫొటోలు దిగేందుకు.. చూసేందుకు వెళ్లి వారి హడావుడితో ఆ ప్రాంతమంతా సందడి నెలకొంది.

రూ.లక్షలు చేతులు మారాయి..

కోడి పందేలు, లోనాబైటా(పేకాట)ల్లో రూ.లక్షలు చేతులు మారాయి. పందెం కోడి పొడిచిందనగానే.. ఒకరి మొఖంలో ఆనందం.. మరొకరి మొఖంలో నిరాశ కనిపించింది. పందెం గెలిచినప్పుడు ఆ హడావుడి అంతా ఇంతా కాదు.. పందెం కేవలం ఐదు నిమిషాల్లోనే ముగిసేది. ఒక్కొక్క పందేనికి మధ్య సుమారు అరగంట వరకు బిర్రుల్లో పందేలు వీక్షించేందుకు వెళ్లినవారు నిరీక్షించాల్సి వచ్చింది. ఈ సారి కోడి పందేలు తిలకించడానికి మహిళలు సైతం తరలిరావటం ఆసక్తికరంగా మారింది.

అసలు తంతంతా పేకాటదే..

పండుగ మూడురోజులు కోడి పందేలు అనవాయితి పేరుతో జోరుగా పేకాట జూదం నడుస్తుంది. రాత్రి, పగలు తేడా లేకుండా ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో కోట్ల రూపాయల పేకాట జరిగింది. అదేవిధంగా గుంటాట పట్టాలు, నంబర్ల ఆట జూదం పురివిప్పింది. జూదగాళ్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కోడి పందేల బిర్రుల సమీపంలో మద్యం, మాంసం, బిర్యానీ, పలావ్‌ ఘుమఘుమలాడే వంటకాలతో ఆకట్టుకున్నారు. ఇకపోతే పెద్ద పెద్ద బిర్రుల్లో అన్ని ఏర్పాట్లు చేసి ఆహా అనిపించారు.

బీఆర్‌ఎస్‌ సభను జయప్రదం చేద్దాం..


వైరా : మోటర్‌ సైకిల్‌ ర్యాలీలో ఎమ్మెల్యే రాములునాయక్‌, నాయకులు


సత్తుపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

వైరా: ఖమ్మంలో బుధవారం జరగనున్న బీఆర్‌ఎస్‌ సభను జయప్రదం చేయాలని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌ పిలుపునిచ్చారు. సభ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌, ఆంథోల్‌ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌తో కలిసి సోమవారం వైరాలో భారీ మోటర్‌ సైకిల్‌ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి శాంతినగర్‌ అయ్యప్పస్వామి ఆలయం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సభను జయప్రదం చేయడం ద్వారా బీఆర్‌ఎస్‌ సత్తా చాటాలన్నారు. అనంతరం సభ విజయవంతంగా కావాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే రాములునాయక్‌ స్థానిక హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే బానోత్‌ చంద్రావతి, మార్క్‌ఫెడ్‌ రాష్ట్ర వైస్‌ చైర్మన్‌ బొర్రా రాజశేఖర్‌, వైరా మున్సిపల్‌ ఛైర్మన్‌, వైస్‌ఛైర్మన్లు సూతకాని జైపాల్‌, ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, ఏఎంసీ చైర్మన్‌ బీడీకే.రత్నం, నాయకులు బాణాల వెంకటేశ్వర్లు దార్న రాజశేఖర్‌, తదితరులు పాల్గొన్నారు.

వేలాదిగా తరలిరావాలి..

సత్తుపల్లి/తల్లాడ/కల్లూరు: ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న బీఆర్‌ఎస్‌ పార్టీ బహిరంగసభను విజయవంతం చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. స్థానిక క్యాంప్‌ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులతో ఆయన జనసమీకరణ సమీక్షించారు. గ్రామాల నుంచి సమీకరణ వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి 50వేల మందికి తగ్గకుండా తరలించేందుకు ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. అలాగే, హాజరయ్యే వారికి వాహనాలు, ఇతర సౌకర్యాలు సమకూర్చాలని సూచించారు. ఆత్మ కమిటీ చైర్మన్‌ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌ కొత్తూరు ఉమామహేశ్వరరావుతో పాటు ఎస్‌.కే.రఫీ, దొడ్డా శంకర్‌రావు, గోగులమూడి బాలాజీరెడ్డి, కొండపల్లి రమేష్‌రెడ్డి, గఫార్‌, ఎస్‌.కే.మౌలాలీ, అబ్దుల్లా, మేకా నర్సింహారావు, గుండ్ర రాఘవేందర్‌ పాల్గొన్నారు. కాగా, తల్లాడ, కల్లూరుల్లో జరిగిన సన్నాహక సమావేశాల్లో సత్తుపల్లి, నర్సంపేట ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని జనసమీకరణపై సూచనలు చేశారు. ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డితో పాటు దూపాటి భద్రరాజు, డి.వెంకట్‌లాల్‌, దిరిశాల దాసురావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, జీవీఆర్‌, తేళ్లూరి రఘు, ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజమ్‌కుమార్‌తో పాటు డాక్టర్‌ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, బోబోలు లక్ష్మణరావు, కాటమనేని వెంకటేశ్వరరావు, ఇస్మాయిల్‌ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల, కారేపల్లిల్లో ర్యాలీ..

కొణిజర్ల/కారేపల్లి: బీఆర్‌ఎస్‌ సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం కొణిజర్లలో మండల కమిటీ ఆధ్వర్యాన మోటర్‌ సైకిల్‌ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ గోసు మధు, జెడ్పీటీసీ కవిత, ఆత్మకమిటీ చైర్మన్‌ శ్రీను, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. అలాగే, కారేపల్లిలో నిర్వహించిన ర్యాలీలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్‌తో పాటు రావూరి శ్రీనివాసరావు, పిల్లి వెంకటేశ్వర్లు, అజ్మీరా వీరన్న, అడ్డగోడ ఐలయ్య, జాల సాంబ, మర్సకట్ల రోషయ్య, డేగల ఉపేందర్‌ తదితరులు పాల్గొన్నారు.


కొణిజర్ల: మోటర్‌ సైకిల్‌ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్‌ శ్రేణులు


కారేపల్లిలో..

వందేభారత్‌ రైలుకు స్వాగతం

మధిర: సికింద్రాబాద్‌ నుంచి విశాఖపట్నం వరకు రాకపోకలు సాగించనున్న వందేభారత్‌ రైలు ఆదివారం ప్రారంభమైంది. తొలిరోజు ప్రయాణికుల సందర్శన కోసం ఆదివారం మధిర కూడా కాసేపు రైలును ఆపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రైల్వేస్టేషన్‌ వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైలుకు స్వాగతం పలికారు. అలాగే, రైలును చూసేందుకు స్థానికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు పాపట్ల రమేష్‌, గుండా చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు ఏలూరి నాగేశ్వరావు, పెరుమాళ్లపల్లి విజయరాజు, చిలువేరు సాంబశివరావు, రామేశెట్టి నాగేశ్వరావు, కుంచం కష్ణారావు, కోనా నరసింహారావు, తాలూరి సురేష్‌, కనపర్తి సోమేశ్వరావు, కొప్పురావూరి రామయోగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.


డ్రైవర్‌ను సన్మానిస్తున్న నాయకుడు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ


సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేస్తున్న గ్రామ ఉపసర్పంచ్‌ గోపాలరావు

చింతకాని: మండలంలోని నేరడ గ్రామంలో లబ్ధిదారులు సిలువేరు లక్ష్మి, మట్టా మమత లకు సోమవారం గ్రామ ఉపసర్పంచ్‌ దూసరి గోపాలరావు సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మి, మమత లకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.52 వేల చెక్కులను వారికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు షేక్‌ దస్తగిరి, గోగుల ఆదినారాయణ, మట్టా రవి, కాటిరాల మహేష్‌, మట్టా నరేష్‌, బండి విజయ్‌కుమార్‌, సుబ్బారావు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్‌ ప్లీజ్‌

నీరులేని తొట్టి నిరుపయోగం



ముదిగొండ మండలంలోని గంధసిరిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ కింద నిధులు మంజూరు చేసి నిర్మించిన పశువుల నీటి తొట్లు నీరు లేక నిరుపయోగంగా మారాయి. దీంతో రూ.లక్షల్లో ఖర్చు చేసి నిర్మాణాలు చేపట్టి వాటిలో నీటిని నింపకపోయే సరికి దారిన వేళ్లే పశువులకు ఉపయోగం లేకుండా ఉంది. దాని నిర్వహణ బాధ్యత పంచాయతీ పాలకులు, అధికారులపై ఉన్నప్పటికీ, గాలికి వదిలేశారు. పశువులు దాహం వేసినప్పడల్లా సమీప వాగులు, చెరువుల్లోకి వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న పశువుల నీటి తొట్ల నిర్వహణ సక్రమంగా వినియోగంలోకి తీసుకురావాలని పశుపోషకులు, రైతులు కోరుతున్నారు.

– ముదిగొండ

ప్రశ్నించాల్సిన అధికారి : కొండ నరేష్‌, పంచాయతీ కార్యదర్శి, గంధసిరి
సెల్‌ నంబర్‌ : 9505093904